

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 5 | అక్టోబర్ | 2025 | పేజీలు : 18





# కసరత్తు షురూ...!



- గెలుపు గుర్రాల కోసం పార్టీల ఆరా
- అభ్యర్థుల బలాబలాలపై సేకరణ
- కాంగ్రెస్ లో ప్రతి సెగ్మెంట్ కు ముగ్గురి చొప్పున ప్రతిపాదన
- ఎమ్మెల్యేల ప్రతిపాదిత జాబితను పీసీసీకి పంపనున్న డిసిసి
- లోకల్ సర్వే తరువాత ఫైనల్ అభ్యర్థి ప్రకటన
- ఎమ్మెల్యే ఎంపికనే ఫైనల్
- బిజేపి, బీఆర్ఎస్ లోనూ అభ్యర్థుల సెలక్షన్ షురూ

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , అక్టోబర్ 04, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ కసరత్తు షురూ అయింది. ఎంపిటిసి, జడ్పిటీసి, సర్పంచ్ ఎన్నికలలో గెలుపు గుర్రాల ను ఎంపిక చేయడం పై ముఖ్య నేతలు దృష్టి పెట్టారు. మరో వైపు పిసిసి నుంచి రాష్ట్రంలో స్థానిక ఎమ్మెల్యేలను , ఎంపిలు, ఎమ్మెల్సీల నుంచి సరైన అభ్యర్థుల ఎంపిక కోసం కనీసం ముగ్గురి చొప్పున పేర్లతో ఆశావహుల జాబితా సిద్ధం చేయాలని సూచించింది. పార్టీ నుండి వచ్చిన ఆదేశాల మేరకు క్యాండిడెట్ల సెలక్షన్ ప్రాసెస్ ప్రారంభించారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల పై ఫోకస్ పెట్టింది మిగతా 2లో..



## గుప్పుమంటున్న గుడుంబా

మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

వసూళ్లకు ప్రైవేట్ సిబ్బంది!

7 లో

## తొర్రూరు లో వీధి శునకాల వీరంగం

- పలు వార్డుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్న వైనం
- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు
- వీధిశునకాల కాటుకు బలవుతున్న స్థానిక ప్రజలు
- కుక్కలకు ఉన్న రక్షణ కూడా మనుషులకు లేదా అంటూ ప్రశ్నిస్తున్న స్థానికులు?
- ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తిలోదక్కాలు ఇచ్చిన మున్సిపల్ అధికారులు
- జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న ప్రజలు

6 లో





## చదువుల తల్లికి ఆర్థిక కష్టాలు


డాక్టర్ కావలసిన దళిత బిడ్డ కూలీగా జీవించాల్సిందేనా?

పేదరికంలో మగ్గిపోతున్న శృతి

2 లో

సహాయం చేసే చేతుల కోసం ఎదురుచూపులు





## రెండు కొత్త కార్ల బీభత్సం

2 లో

- రెండు కార్లు పరస్పరం ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి
- ఉప్పరపల్లికి చెందిన మైభ మహిళగా గుర్తింపు



## చదువుల తల్లికి ఆర్థిక కష్టాలు

వర్ధన్నపేట అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: డాక్టర్ కావలసిన దళిత బిడ్డ పేదరికం అడ్డు వచ్చి కూలిగానే మిగిలిపోయాయి పరిస్థితులు ఉన్నాయి. చదవాలని ఎంతో ఆశ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు సహకరించక దీనవస్థలో ఆ చదువుల తల్లి మగ్గిపోతుంది. వర్ధన్నపేట గ్రామానికి చెందిన అనపర్తి శృతి నీట్ పరీక్షలో ర్యాంకు సాధించి భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ సీటు సాధించి తన తోటి వారి మధ్య గొప్పగా నిలిచింది. కూలి చేసుకుంటూ జీవించే మాదిగ కులంలో జన్మించిన శృతి ఆర్థిక స్తోమత లేక డాక్టర్ సీటును వదులుకునే పరిస్థితిలో ఉంది. ఉన్న ఊర్లో పనులు దొరకక హైదరాబాద్ చింతల్లో ఉంటున్నారు.తండ్రి అనపర్తి సామ్యూల్ దివ్యాంగుడు కూలి పనులు కూడా చేయలేని అశక్తతతో ఉన్నాడు. తల్లి వనపర్తి యకంత కుత్బుల్లాపూర్ లోని అపార్ట్మెంట్లలో బట్టలుతికి కుటుంబాన్ని పోషిస్తున్నది. వారికున్న అమ్మాయిని కాలక్షేపంగా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఉంచి చదివించారు. శృతి చదువులో రాణించి నేడు డాక్టర్ సీటు సాధించినా ఆమెను చదివించే స్తోమత లేక ఏమి చేయాలో తెలియక తల్లడిల్లుతున్నారు. శృతికి అన్నయ్య ఉన్నప్పటికీ అతను పెళ్లి చేసుకుని ఎక్కడో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. కళాశాలలో శృతితో పాటే చదువుకున్న విద్యార్థులు పరిస్థితిని తెలుసుకొని బాధపడుతున్నారు. దళిత జాతిలో పుట్టిన తనలాంటి నిరుపేదలను ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వంతో పాటు సభ్యసమాజంలోని విద్యా ప్రేమికులు ముందుకు రావాలని శృతి చేతులెత్తి మొక్కి ఆర్తిస్తున్నది. సహాయం అందించాలని గొప్ప మనసున్న పెద్దలు మొబైల్ నెంబర్ 8977280508 ద్వారా సంప్రదించి సహకారం అందించాలని వేడుకుంటుంది.

## రెండు కొత్త కార్ల బీభత్సం

వర్ధన్నపేట అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: రెండు కార్లు పరస్పరం ఢీకొని రహదారిపై ఉన్న మహిళను ఢీ కొట్టడంతో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిలోని వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద రెండు కార్లు ఒకదానికి ఒకటి వేగంగా ఓవర్టేక్ చేయడంతో రెండు కార్లు పరస్పరం ఢీకొని రోడ్డుపై బస్సు కోసం ఎదురు చూస్తున్న వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జిల్లా మైబా (40)ను ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందింది. మైభ ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో సఫాయి కార్మికురాలిగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుంది. రెండు కార్లు జాతీయ రహదారిపై బీభత్సం సృష్టించి పరస్పరం ఢీకొనడంతో ఒక కారులో ఎయిర్ బెలూన్ లు తెరుచ్చుకోవడంతో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు ప్రాణాపాయం తప్పింది.ఇరు కార్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకొనిపోలీసులు విచారణ చేపట్టరు.

## మృతుల కుటుంబ సభ్యులకు బియ్యం అందవేత



ఎనమాముల అక్టోబర్ 04మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మూడవ డివిజన్ పైడిపల్లి సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్ ఆధ్వర్యంలో ఇటీవలి కాలం లో అనారోగ్య సమస్యలతో మరణించిన జన్ను బద్రి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి సహాయం గా 50కిలోల బియ్యం అందజేశారు . కార్యక్రంలో జన్ను సురేందర్, సింగరపు కుమార్ ,బురం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కసరత్తు షురూ...!

మొదటి పేజీ తరువాయి..

ఎలాంటి పొరపాట్ల కు తావివ్వ కుండా గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక ఉండాలని భావిస్తుంది. కాంగ్రెస్ లో ప్రతి ఎంపిటిసి, జెడ్పిటీసీ , సర్పంచ్ స్థానానికి ముగ్గురు చొప్పున అభ్యర్థుల ను ఎంపిక చేయనున్నారు. స్థానిక మండల నాయకులు చర్చించుకొని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే కు ప్రతిపాదిస్తే వారిలో లోకల్ సర్వే ఆధారంగా ముగ్గురిని ఎంపిక చేసి జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కి అందించనున్నారు. అక్కడ ఓకే అయిన తరువాత పిసిసి స్థాయిలో చర్చించి పోటీ చేసే జడ్పిటీసీ అభ్యర్థులను ప్రకటించ నున్నారు. అయితే నియోజకవర్గ ఎమ్మెల్యేల ఎంపిక నే ఫైనల్ కానుంది. ఎంపిటిసి ,జెడ్పిటిసి ఎన్నికలు పార్టీ గుర్తులతో జరుగుతుండగా సర్పంచ్ ఎన్నికలు మాత్రం పార్టీ సింబల్ లేకుండా జరుగుతాయి. ఇండిపెండెంట్ గుర్తులతోనే అయినా పార్టీ బలపర్చిన అభ్యర్థి కీలకం కావడంతో అందు కు తగిన విధంగా కసరత్తు చేస్తున్నారు.

### త్రిముఖ పోరు...

ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధానంగా కాంగ్రెస్, బిజేపి, బీఆర్ఎస్ అభ్యర్థల మధ్యే పోటీ ఉండనుంది. కొన్ని మండలాల్లో వామపక్ష పార్టీల ప్రభావం ఉండనుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతుంది. నియోజకవర్గాల్లో ఆయా అభ్యర్థుల ఎంపిక కసరత్తు జరుగుతుంది. రిజర్వేషన్లు కలిసొచ్చిన వారు పోటీ పై తమ అసక్తిని బయట పెడుతున్నారు. దీంతో ఖర్చు భరించే సోమత్త ఉందా లేదా అని ముఖ్య నేతలు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు జాబితాను సిద్ధం చేస్తున్నారు. అయితే ఆశావహులు, పార్టీ నేతలు మాత్రం రిజర్వేషన్ల పై ఈ నెల 8న కోర్టు ఇచ్చే ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తరువాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ బలహీన పడింది. లోక్ సభ ఎన్నికల్లో ఏక పక్షంగా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు పోల.

# స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి చెత్త బుట్టలు పంపిణీ చేసిన మేయర్

### మోడల్ డివిజన్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

వరంగల్ టౌన్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం నగర పరిధి లోని 29 వ డివిజన్ ను మోడల్ డివిజన్ గా చేపట్టి స్వచ్ఛ భారత్ లో భాగం గా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి శానిటేషన్ పై అవగాహన కల్పించడమే కాకుండా స్థానికులకు తడి పొడి చెత్తను వేరుగా అందించడానికి వీలుగా చెత్త బుట్టలను మేయర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరు గా అందించడానికి వీలుగా ప్రజలలో అవగాహన కలిగించడానికి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా 29 డివిజన్ ను మోడల్ డివిజన్ గా పైలెట్ గా తీసుకొని తొలి సారిగా అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డివిజన్ లోని రామన్న పేట లోని 11 వ బ్లాక్ గాంధీ విగ్రహం ప్రాంతంలో స్థానికులకు చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరిగిందని






బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్ళి తడి పొడి చెత్త వల్ల కలిగే అనర్థాలను మేయర్ కమిషనర్ లు వివరించారు. తడి చెత్తను ప్రతి రోజు డంప్ యార్డు కు చేర్చడం తద్వారా అక్కడ నిప్పు రాజేయబడి దాని నుండి వచ్చే పొగ వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందని, గృహిణులు తడి చెత్తను కార్పొరేషన్ నుండి వచ్చే చెత్త తరలింపు వాహనాలకు ఇవ్వకూడదు అని భావిస్తే వారే ఇంటి వద్ద నే తడి చెత్త ను ప్రాసెసింగ్ చేయడం ద్వారా 21 రోజుల తర్వాత కంపోస్ట్ ఎరువు (మట్టి గా) తయారు అవుతుందని దానిని ఇంటి లో పెంచబడే మొక్కల పెరుగుదలకు వినియోగించ వచ్చని తెలిపారు. పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలలో అమ్మడం ద్వారా ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని వరంగల్ నగరాన్ని క్లీన్ నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా స్వచ్ఛ నగరం గా తీర్చిదిద్ది పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని మేయర్ అన్నారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను, భద్రకాళి దేవస్థాన ధర్మ కర్త ఓరుగంటి పూర్ణ తదితరులు పాల్గొన్నారు

# మానసికంగా దృఢంగా ఉండాలి




## మానసిక వైద్యురాలు డాక్టర్ బండి రాధికా రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4,మేజర్ న్యూస్ (సూర్య): మానసికంగా దృఢంగా ఉంటేనే శరీరకంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ బండి రాధికా రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య శ్రేయస్సు అవగాహన వారోత్సవం సందర్భంగా శనివారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 2 కే రన్ నిర్వహించిన అనంతరం మానసిక ఆరోగ్యం లేనిదే శారీరక ఆరోగ్యం లేదు అనే అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బండి రాధికా రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నిత్యం మన జీవనశైలిలో ఎన్నో మార్పులు చేర్పులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఏదో విధంగా మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎంత శరీరక వ్యాయామం చేసినా ఫలితం ఉండదని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడాలంటే ముందుగా ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూఢన మ్మకాలను నమ్మవద్దని, అవసరమైతే మానసిక వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి సలహాలు పాటించి మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలని డాక్టర్ రాధికా రెడ్డి చెప్పారు. డాక్టర్ వీరన్న మాట్లాడుతూ..ది ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ (డిస్ట్రిక్ట్ 320 ఎఫ్, రీజియన్ ш, జోన్ ఐఐఐ) మానసిక ఆరోగ్య శ్రేయస్సు అవగాహన వారోత్సవాలను అక్టోబర్ 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నో హెల్త్ విత్ఔట్ మెంటల్ హెల్త్ అనే నినాదంతో ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలను చేపడుతోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ మాధపెద్ది వెంకట్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి లయన్ పర్కాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, , డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, సీనియర్ బాధ్యులు డాక్టర్ వెనిగళ్ల జగన్మోహనరావు, ఘనపురపు అంజయ్య, బవిరిశెట్టి నాగేశ్వర్ రావు, మాలె కాశీనాథ్, పారుపల్లి రమేశ్, చౌడవరపు సుధాకర్, మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కామ సంజీవరావు, మరిపెడ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, పరంధామయ్య, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలపిండెల మల్లయ్య, సెక్రటరీ ఆకుల శంబయ్య, వాకర్స్ కాఫీ క్లబ్ సభ్యులు ఆకుల రాజు, వంగ రామన్న, కొల్లూరు రవికుమార్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో నీతి నిజాయితీ గల అభ్యర్థులను గెలిపించండి

### నోట్లతో ఓట్లను కొనే అభ్యర్థులను తిరస్కరించండి

### దేశ సమగ్రత సమైక్యత కొరకు

### లౌకిక వామపక్ష పార్టీలను స్వాగతించండి

### హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి,

### రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

హసన్ పర్తి , అక్టోబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నీతి నిజాయితీ గల అభ్యర్థులను, లౌకిక వామపక్ష పార్టీలను గెలిపించాలని హనుమకొండ జిల్లా సీపీఐ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు.శనివారం హసన్ పర్తి మండల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్లాపూర్ గ్రామంలో దోమ రాకేష్, మజ్జిగ అజయ్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా కర్రె బిక్షపతి, నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26, 2025 కు శత వార్షికోత్సవ సభ ఖమ్మంలో








నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రామిక, రైతు, కష్టజీవుల పక్షాన నిరంతర పోరాటాలు నిర్వహించి శ్రమజీవులకి అనేక విజయాలు సాధించి పెట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఓట్ల తొలగింపు, ఓట్ల చోరీతో అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తినారు. నిత్యా వసర వస్తువుల ధరలు పెంచి పది సంవత్సరాలుగా ప్రజలపై జిఎస్టి విధించి కోట్ల రూపాయలు కొల్లగొట్టారని వాటిని తిరిగి ప్రజలకు చెల్లించాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన స్వతంత్ర సంస్థలైన జ్యుడీషియరీని, సిబిఐని, గవర్నర్ పదవిని, రాష్ట్రపతి పదవిని దుర్వినియోగం చేస్తున్నారని కేంద్రంపై ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు 15 లక్షల కోట్లు మొండి బకాయిల పేరుతో లోన్స్ రైట్ ఆఫ్ చేయడం క్షమించరాని విషయం అన్నారు. చిన్న,సన్న కారు రైతాంగం పేదలు లక్ష,పది లక్షల లోన్ తీసుకొని చెల్లించకుంటే వారి ఆస్తులు జప్తులు చేసే పాలకులు ధనవంతులకు మాత్రం అప్పులు రద్దు చేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో బీసీ హక్కుల రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, హసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ నాయకులు సాంబయ్య, జక్కుల సాంబరాజు, గిన్నారపు రాజు, అనంతసాగర్ దాసు,నాంపల్లి లక్ష్మయ్య, నేదునూరి రామచందర్, నేదునూరి చేరాలు, దోమ రాజమౌళి వంగపాడు వెంకటేష్,మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం



నల్లబెల్లి, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ శనివారం పరమ పదించి నారు. హన్మకొండలోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద పార్థీవదేహాన్ని ప్రజలు,అభిమానుల సందర్శనార్థం ఉంచుతారు. ఆదివారం(నేడు) మ. ద్యాహ్నం హన్మకొండలోని పద్మాక్షమ్మ గుట్ట పక్కన గల శివముక్తి ధామ్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారు.

## కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 04, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో సహాయక కేంద్రంను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రం 24/7 పాటు పనిచేస్తుందని పేర్కొన్నారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సహాయక కేంద్రం ఫోన్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ సూచించారు.

## గ్రూప్-1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందిన రాహుల్ ను అభినందించిన ఎమ్మెల్యే నాగరాజు



ఎనుమాముల, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: పేద కుటుంబం నుంచి కష్టాలు ఎదుర్కొంటూ, పట్టుదలతో చదువుకొని అంచలంచలుగా ఇంతటి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం గ్రూప్1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా ఉద్యోగం పొందిన రాహుల్ ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించారు. మరింత ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు గ్రామానికి చెందిన గాలి విజయలక్ష్మి – రవికుమార్ దంపతుల కుమారుడు గాలి రాహుల్ గ్రూప్–1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్గా ఉద్యోగం పొందిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ 'పేద కుటుంబం నుంచి కష్టాలు ఎదుర్కొంటూ, పట్టుదలతో చదువుకొని అంచలంచలుగా ఇంతటి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణమన్నారు. ఈ విజయంతో తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా, మామునూరు గ్రామానికి, వరంగల్ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికే పేరు ప్రఖ్యాతలు తెచ్చారని అభినందించారు. కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ – విక్టర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, శాంతిభద్రతలు (లా అండ్ ఆర్డర్), సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్పోస్టుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, రూట్ మ్యాప్ ల తయారీ, రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతుల మంజూరు వంటి కీలక అంశాలపై అధికారులకు అవగాహన కల్పిస్తూ స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలు, రెండవ





విడతలో 6 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని పేర్కొన్నారు. ఎన్నికలు శాంతియుత నిర్వహణకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి)ను కఠినంగా అమలు చేయాలని, జిల్లా సరిహద్దుల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి లైవ్ వెబ్ కాస్టింగ్, ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఆర్ ఓ లు ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు టాయిలెట్స్, ఫర్నిచర్, ర్యాంప్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రహరీ గోడలు లేని పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో రూట్ మ్యాప్ లు రూపొందించాలని, రాజకీయ పార్టీల ప్రచారాలకు అవసరమైన అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా సిబ్బందిని నియమించి, ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ కల్పించాలని అన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, అక్రమ ప్రచారాలు వంటి ఉల్లంఘనలపై నిరంతరం నిఘా పెట్టి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలు, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత పొరపాట్లు జరగకుండా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. రిసెప్షన్,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరుకూ భద్రతతో కూడిన వాతావరణంలో ఓటు వేసే అవకాశం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సిఈఓ రామి రెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపిడిఓ లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమం రద్దు



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 04, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04 ,మేజర్ న్యూస్: జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శనివారం స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల కోసం ఏకాశీల బిఈడి కాలేజ్, ఏబీవీ, విబిఐటి కాలేజీలను అలాగే జనగామ మండలం సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం కోసం స్థానిక గౌతమ్ మాడల్ స్కూల్ ను డిసిపి రాజమహేంద్ర నాయక్,ఏసిపి పండరి చేతన్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాలకు అనుగుణంగా డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ లు ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద చేయవలసిన ఏర్పాట్లు, వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ బందోబస్తు రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. కార్యక్రమం లో జనగామ ఎంపీడీఓ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.







# జంక్షన్ల నిర్వహణ పక్కాగా జరగాలి

## జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి




హనుమకొండ, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: జంక్షన్ల నిర్వహణ పక్కాగా జరగాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి అన్నారు.శనివారం జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని అలంకార్, జవహర్ కాలనీ, వడ్డేపల్లి, ఫాతిమనగర్ జంక్షన్ల వద్ద పూర్తయిన అభివృద్ధి పనులు, నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కూడలిలను అందంగా తీర్చిదిద్దిన తర్వాత వాటి నిర్వహణ పై నిర్లక్ష్యం చూపకూడదని, ప్రతిరోజూ పరిశీలించి శుభ్రత, విద్యుద్దీపాల నిర్వహణ,





మొక్కల సంరక్షణ వంటి అంశాలపై నిత్యం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కూడలిల సుందరీకరణ ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా చూసుకోవడం అవసరమన్నారు. ప్రజలు నిత్యం చూస్తూ ఉండే కూడలిలను పట్టణం ప్రతిబింబంగా భావించి వాటి నిర్వహణలో అత్యంత శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ ఈఈలు రవి కుమార్, సంతోష్ బాబు ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి దీపాల సమస్యను పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్ ని కలసి వినతి పత్రం అందచేసిన

### 16వ డివిజన్ కార్పొరేటర్

### మున్సిపల్ కమిషనర్ ని కలిసిన అన్ని పార్టీల కార్పొరేటర్లు

గీసుగొండ అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : 16వ డివిజన్ పరిధిలో ఉన్న వీధి దీపాల సమస్య ఎక్కువ ఉందని, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని కార్పొరేటర్ సుంకర మనిషా శివకుమార్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు.శనివారం వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ,మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా వీధిదీపాలు, మరియు సెంట్రల్ లైటింగ్ సరిగా పనిచేయడం లేదని వాటిని ఎవరు పట్టించుకోవడం లేదని, వాటి వల్ల జనావాసాల్లోకి పాములు, విష పురుగులు వచ్చి సామాన్య ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు అని, సరైన లైటింగ్ లేకపోవడం వల్ల వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి అని. వాటిని వెంటనే రిపేర్ చేసి అందుబాటులోకి



తీసుకురావాలని, స్ట్రీట్ లైట్స్ ఆన్ ఆఫ్ సిబ్బందిని వెంటనే కేటాయించి తగు చర్యలు త్వరితగతిన తీసుకోవాలని కోరారు.డివిజన్ లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు.

# ప్రజావాణి రద్దు

### ఎన్నికల కోడ్ అమలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 04, మేజ ర్ న్యూస్: జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమ లులో ఉన్నందున ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించవలసిందిగా కలెక్టర్ కోరారు.

# సోమవారం నిర్వహించే

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 4 (మేజర్ న్యూస్): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్

# జాయింట్ సెక్రెటరీగా అన్నెపు కుమార్



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 04,మేజర్ న్యూస్(సూర్య):సెప్టెంబర్ 23 న మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పట్టణంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ ఐలయ్య ఆధ్వర్యంలో జరిగినటువంటి స్టేట్ జనరల్ బాడీ మీటింగు నూతన కమిటీ ఎన్నికకోసం ముఖ్య అతిధిగా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఇండియా సెక్రెటరీ జీత్రత్ త్రోమర్ సమక్షమ్మలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా అన్నెపు కుమార్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కుమార్ మాట్లాడుతూ తనను గుర్తించి ఈ బాద్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. షూటింగ్ బాల్ ను రానున్న రోజుల్లో రాష్ట్ర. జాతీయలో ముందుకు తీసుకుపోతనని అన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ సుభాష్ గౌడ్ కు ఘన నివాళులు



హనుమకొండ టౌన్, అక్టోబర్ 04 ,మేజర్ న్యూస్ సూర్య: సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం హన్మకొండ బీమారం సదానందకాలనీ లోని డివిఆర్ గార్డెన్ లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సుభాష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఆదర్శ కాలేజ్ అధినేత బూర విద్యాసాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మార్క విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ లు బిఆర్ లెనిన్, చిలుముల సుధాకర్, తడక రాజ్ నారాయణ, గడ్డం కేశ మూర్తి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పొగాకుల అశోక్, దొంతు నవీన్, వేణు, మచ్చిక అరుణ్, యాకన్న, సుభాష్, శ్రీనివాస్, జితేందర్, తిరుపతి, పవన్, ఆదర్శ్, రమేష్, అడ్వకేట్ బత్తిని రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగింత

### హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్




హనుమకొండ టౌన్, అక్టోబర్ 04 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ గుడిబండల్ కి చెందిన హరికిషన్ జూన్ నెలలో ములుగు క్రాస్ రోడ్ లో తన లక్ష రూపాయల విలువ గల ఐ ఫోన్ 16 ప్రో మొబైల్ ని పోగొట్టుకున్నట్లు సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగా శనివారం అట్టి మొబైల్ ని హనుమకొండ పోలీస్ స్టేషన్ ఐ టి కోర్ టీం రఘుపతి ట్రేస్ చేసి అతనికి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ని పోగొట్టుకున్నట్లయితే సిఈఐఅర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని

## మేయర్ ను కలిసిన సూపరిండెంట్ ఇంజనీర్

### బల్దియా ఎస్ ఈ గా బాధ్యతలు

### చేపట్టిన సత్యనారాయణ



వరంగల్ టౌన్, అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: బల్దియా ఎస్ఈ గా నూతనం గా పదవి బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సత్యనారాయణ శనివారం నగర మేయర్ గుండు సుధారాణి ని బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ ఎస్ ఈ కి శుభాకాంక్షలు తెలిపారు.

# తొర్రూరు లో వీధి శునకాల వీరంగం

**పలు వార్డుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్న వైనం**

**చోద్యం చూస్తున్న మున్సిపాల్ అధికారులు**

**వీధిశున కాల కార్డులకు బలవుతున్న స్థానిక ప్రజలు**

**కుక్కలకు ఉన్న రక్షణ కూడా మనుషులకు లేదా అంటూ ప్రశ్నిస్తున్న స్థానికులు?**

**ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు త్రిలో దక్కాలి ఇచ్చిన మున్సిపల్ అధికారులు**

**ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న ప్రజలు**



తొర్రూర్ అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక తొర్రూరు పట్టణ కేంద్రం లో ఉన్న పలు వార్డుల్లో వీధి శునకాలు గూౌపులు గుంపులుగా తిరుగుతున్న అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదు. రాత్రి వేళల్లో స్థానిక ప్రజలు బయటకు వెళ్ళాలంటే ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నరు. దానితో పాటు 12 వ వార్డులో పందు లు స్త్వరవిహారం చేస్తూ పలు ఇండ్ల లోకి ప్రవేశిస్తున్న యని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. వీధులలో శునకాలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఎవరిపై ఏ సమయంలో దాడి చేస్తాయో అనే భయం ఆందోళనతో పట్టణ ప్రజలు ఉక్కిరిబిక్కిరి




అవుతున్నారు. అధికారులు మాత్రం 'కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న తీరుగా 'వ్యవహరించడం విశేషం. గత కొద్దిరోజుల క్రితం దుబ్బ తండ ప్రాంతంలో ఆరేళ్ల గిరిజన బాలికను పిచ్చి కుక్క చెవినే కొరికి వేసింది. అయినా కూడా అటాధికారులు ఈ ఘట్టనపై ఎలాంటి చర్యలు చేపట్టక పోవడ సోచనీయం.అదేవిధంగా అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించు కున్న దాఖలాల్ లేకపోవడం ఏంటని స్థానికులు నివ్వెరపోతున్నారు. ప్రజా పాలనలో ప్రజల యొక్క భద్రత గాలికి వదిలేసారని, వీధి శునకాలకు ఉన్న రక్షణ కూడా ప్రజలకు లేకపోవడం దౌర్భాగ్యం అంటున్నారు. ఈ శునకాలకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను తొర్రూరు పశువుల అంగడి పక్కన నిర్మించి ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ద్వారా కుక్కలను నివారించాలని కార్యక్రమం చేపట్టి, ఆ తర్వాత దాన్ని మూడు నాళ్ళ ముచ్చటగా మార్చి అధికారులు చేతులు దులుపుకొని, మౌనం వహించడం ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇంక ఎంతమంది పిల్లల పెద్దలు వీధి శునకాల కాటుకు బలికవలో అంటూ సానికులు చర్చించుకుంటున్నారు.. కావున జిల్లా కలెక్టర్ అంశంపై స్పందించి మున్సిపల్ అధికారుల తీరుపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని వీధి శనకాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి తొర్రూర్ పట్టణ ప్రజలకు శునకాల బారి నుండి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# కుటుంబ వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది

### క్రైమ్ ఏసీపీ సదయ్య



వరంగల్ టౌన్, అక్టోబర్ 04 ,మేజర్ న్యూస్ సూర్య: కుటుంబ వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత మహిళా పోలీసులపై, అధికారులపై ఉందని క్రైం ఏసీపీ మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ సూర్య ప్రసాద్ కు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా క్రైం ఏసీపీ శనివారం రంగం పేట లోని వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్ 1 సందర్శించారు. తనిఖీల్లో భాగం స్టేషన్ సంబంధించిన రికార్డులను పరిశీలించడం తో పాటు కేసులకు సంబంధించిన సిడి ఫైల్స్ లను , పెండింగ్ కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో కేసులు, నిందితుల అరెస్ట్ సంబంధించిన వివరాలను స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సూర్యప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాఖపరమైన సమస్యలపై స్టేషన్ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య జరిగే గోడవలపై స్టేషన్ కు వచ్చే బాధితులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించి భార్య భర్త మధ్య సఖ్యతను కుదర్చడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. అలాగే మహిళా బాధితులకు సరైన రీతిలో న్యాయం కూడా అందించాలని ఏసీపీ తెలియజేసారు.





# గుప్పుమంటున్న గుడుంబా

### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

### వసూళ్లకు ప్రైవేట్ సిబ్బంది!

నల్లబెల్లి, అక్టోబర్ 4, సూర్య మేజర్ న్యూస్: నర్సంపేట పట్టణ కేంద్రంలో, నర్సంపేట చుట్టుపక్కల మండలాల్లో నాటు సారా తయారీ, అమ్మకాలు జోరుగా జరుగుతున్న వాటిని కట్టడి చేసే దిశగా ఎక్సైజ్ శాఖ పనిచేయకుండా గుడుంబా తయారీ దారులు ఇచ్చే తాయిలాలకు ఆశపడి మౌనం వహిస్తూ, నెల నెల ముడుపులకు ఆశపడుతూ నాటు సారా కట్టడి విస్మరిస్తున్నారు. పట్టణంలోని వైన్ షాప్ ల యజమానులతో ఒప్పందం కుదుర్చుకొని నెల నెల మామూలకు ప్రాధాన్యమిస్తూ వైన్స్ లో నామ మాత్రపు తనిఖీలను నిర్వహిస్తూ, పల్లెల్లో బెల్టు షాపులకు అండగా నిలుస్తూ, బెల్ట్ షాపులలో సైతం ప్రైవేటు సిబ్బందితో మామూళ్ల వసూళ్లకు దిగుతున్నారని ఎక్సైజ్ అధికారులపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### సారా కట్టడిలో చేతివాటం..

చిన్నా మధ్యతరగతి కుటుంబాలను చిదిమేస్తున్న గుడుంబాని ఉక్కు పాదంతో అణచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న. నర్సంపేటఏజెన్సీ ఏరియాలో గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉండే పల్లె ప్రాంతాల్లో నాటు సారా తయారీ కట్టడిలో అధికారుల అలసత్వానికి ముఖ్య కారణం అధికారులకు అందే మామూలే అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పల్లెల్లో గుడుంబా తయారు చేసే కుటుంబాల వద్ద ఎక్సైజ్ అధికారులు మామూలు వసూలు చేస్తూ దాడులకు దూరంగా ఉంటున్నారని, అడిగిన మామూలు ఇవ్వని వ్యక్తిపై పదేపదే దాడులు నిర్వహించి వాళ్ళ దారికి తెచ్చుకుంటూ, మామూలు ముట్టజెప్పిన వ్యక్తి వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి.ఇదివరకు పల్లెలకే పరిమితమైన గుడుంబా ఇప్పుడు పట్టణ కేంద్రంలో సైతం విరివిగా లభిస్తోంది. పల్లెల్లో కాచిన నాటుసారా రాత్రిళ్లు అక్రమంగా పట్టణ కేంద్రంతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు కూడా రవాణా చేస్తున్న ఎక్సైజ్ అధికారులు నిద్రమత్తులో ఉండటం విశేషం. నర్సంపేట పట్టణ కేంద్రంలో పదుల సంఖ్యలో నాటు సారా విక్రయ కేంద్రాలు ఉన్న వాటిపై చర్య తీసుకోకుండా మామూళ్లకు ఆశపడి వదిలేస్తున్నారని పట్టణ కేంద్రంలో చర్చ జరుగుతుంది.

### వైన్ షాపులకు అధికారుల అండ..

నర్సంపేట ఎక్సైజ్ సిబ్బంది నర్సంపేట వైన్ షాప్ యజమానులతో కుమ్మక్కై ఒప్పందం కుదుర్చుకొని వైన్ షాప్ లో తనిఖీలను నామమాత్రంగా నిర్వహిస్తూ నిబంధనలకు మంగళం పాడి వైన్ షాప్ యజమానులతో చేతులు కలిపి బెల్ట్ షాప్ నిర్వహణకు అభయమిస్తు ఊళ్లల్లో బెల్ట్ షాపులకు



ఊతమిస్తున్నారని ఆయా గ్రామ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వాహకుల దగ్గర నెలవారి మామూళ్లకు ఆశపడి బెల్ట్ షాపుల కట్టడి విస్మరిస్తూ మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు ఉన్నారని, గ్రామాల్లో బహిరంగంగా మద్యం అమ్మకాలు జరుగుతున్న తమకేమీ తెలియదు అన్నట్టు వ్యవహరించడం, మామూలు ముట్టజెప్పని వారిపై పదేపదే దాడులకు పాల్పడి ఎలాగైనా వారిని తమ దారిలోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఎక్సైజ్ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.వైన్స్ యాజమాన్యం ప్రైవేట్ సిబ్బందిని బెల్టు షాపుల్లో పంపించి తమ మద్యం మాత్రమే అమ్మాలంటూ దౌర్జన్యానికి దిగుతున్న, రాత్రి వేళల్లో బెల్ట్ షాపు యజమానులపై దాడులకు దిగుతున్న అటుగా కన్నెత్తి చూడకపోవడం అటు నుంచి బాధితుని పైనే కేసులు నమోదు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతుండటం ఎక్సైజ్ సిబ్బంది చేతివాటాన్ని బహిర్గతం చేస్తోంది.

### ప్రైవేట్ సిబ్బందితో మామూళ్ల వసూలు..

నర్సంపేట ఎక్సైజ్ కార్యాలయంలో ఉన్న ప్రైవేటు సిబ్బందిని మామూళ్లకు వినియోగిస్తూ ఎలాంటి మరక తమ చేతికి అంటకుండా ఎక్సైజ్ అధికారులు జాగ్రత్త పడుతున్నారు. ఎక్సైజ్ కార్యాలయంలో పనిచేసే ప్రైవేటు సిబ్బందినకి నెలనెలా మామూలు వచ్చే వారి వివరాలను అందించి మామూళ్ల వసూళ్లకు వినియోగిస్తూ, వాళ్లకు మాత్రమే ముడుపులు ఇచ్చే విధంగా జారీ చేస్తున్నారని, ఇలా ప్రైవేటు సిబ్బందిని వినియోగించడం వల్ల తమ చేతికి ఎలాంటి మట్టి అంటకుండా జాగ్రత్త పడుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా ముడుపుల వ్యవస్థ నడుస్తుందని నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో చర్చ జరుగుతోంది.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ



రాయపర్తి, అక్టోబర్ 4(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు విక్రమ్ రెడ్డి తండ్రి, సన్నూరు గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు భీష్మా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం భీష్మా రెడ్డి పార్ధవ దేహానికి పూలమాల వేసే నివాళులు అర్పించి భీష్మారెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అతని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం మండలంలోని పన్యా నాయక్ తండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ నాయక్ కుమారుడు గణేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు కిషన్ నాయక్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కొంతం సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సంపత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు సంపత్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, చిర్ర మల్లయ్య, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముద్రపోయిన వెంకటేశ్వర్లు, కుంట రమేష్, కుందూరు జయపాల్ రెడ్డి చిట్యాల వెంకన్న ఎండి నాజర్ చెవ్వ కాశీనాదం, కాంచనపల్లి వనజ రాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ సీటు సాధించిన అరుముల్లా గణేష్‌ను సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

### గణేష్ ఎంబిబిఎస్ విద్య కొనసాగించేందుకు దాతలు సహకరించాలని ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి



ఎనమాముల అక్టోబర్ 04మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల గ్రామానికి చెందిన అరుముల్లా గణేష్ చిన్ననాటి నుంచే తల్లిదండ్రులను కోల్పోయి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటూ కష్టాలను తట్టుకుని ఎలాంటి శిక్షణ లేకుండానే ఎంబిబిఎస్ సీటు సాధించడం గర్వకారణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు ప్రశంసించారు. ఈ సందర్భంగా గణేష్ ఎమ్మెల్యే ను హన్మకొండ సుబేదారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా, ఎమ్మెల్యే నాగరాజు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే వైద్య విద్యకు అవసరమైన పరికరాలను అందజేస్తూ ప్రస్తుతం మరియు భవిష్యత్తులో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అంతేకాక దాతలు ముందుకు వచ్చి గణేష్ విద్య కొనసాగించేందుకు సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు దామెర ఆనందం, సౌరం ప్రభాకర్, మాణిక్యం, అభికేషం, సౌరం అభిలాష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల పరామర్శ



కాటారం, అక్టోబర్ 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన పంతకాని వినయ్, తోట చంద్రయ్య, మాచర్ల మల్లేష్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తోట శేఖర్ కాల్ ఫ్రాక్చర్ కాగా వారిని పరామర్శించారు. తోట రవి ఇటివల ఇసుక లారీ ప్రమాదం లో రెండు కాళ్లు కోల్పోగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పుట్ట మధు వెంట జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్, మాజీ ఎంపీటీసీలు తోట జనార్ధన్, బాసాని రవి,ఊర వెంకటేశ్వరరావు, పంతకాని సడవలి, కొండ గొర్ల వెంకటస్వామి, తైనేని సతీష్, నరివెద్ది శ్రీనివాస్, వంగల రాజేందర్, చీమల వంశీ, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాల పై పార్టీల గురి

### స్థానిక సమరం వేల.. సమర్థుల కోసం వేట
### కొనసాగుతున్న పార్టీ అభ్యర్థుల వడపోత
### పల్లెల్లో నెలకొన్న ఎన్నికల సందడి



మల్హార్, అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య :స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే రేసుగుర్రాలపై కాంగ్రెస్ పార్టీ తో పాటు బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల కోసం వడ పోతకు సిద్ధమయ్యాయి. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా బరిలో దిగేందుకు ఆశావహులు అధినాయకుల చూట్టూ తిరుగుతూ ఉన్నప్పటికీ.. అందులో సమర్థులను గుర్తించే పనిలో ఆయా పార్టీలు ఉన్నాయి. మరో మూడేళ్ల కాలంలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో తమ అభ్యర్థులు పంచాయతీలో నెగ్గితే రానున్న రోజుల్లో అన్ని ఎన్నికల్లో గెలుపొందడం సులభమనే ధీమాతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందులో భాగంగానే తమ మద్దతుదారులను గట్టెక్కించే వ్యూహాలు రచిస్తున్నారు. ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడం, ఈ నెల 8న వాటిపై హైకోర్టులో తీర్పు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. తీర్పు ఎలా వచ్చిన పోటీకి మాత్రం అన్ని పార్టీలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మల్హార్ మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 07 ఎంపీటీసీలు, ఒక జెడ్పీటీసీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ పోటీలో ఉండే ఆశావహులకు ప్రజల్లో పలుకుబడితో పాటు, ఆర్థిక, సామాజిక బలం ఉన్న వారిని నిలబెడితే గెలుపు నల్లేరు పై నడకల ఉంటుంది అనే అభిప్రాయం రాజకీయ పార్టీల్లో ఉంది. పేరున్నప్పటికీ,ఆర్థిక బలం లేకపోతే శ్రమ వృథా అని భావిస్తున్నాయి. మేజర్ గ్రామాలైన తాడిచెర్ల, మల్లారం, రుద్రారం పెద్దతూండ్ల, అన్సాన్ పల్లి తదితర గ్రామాల వచ్చిన రిజర్వేషన్లతో పాటు , ఎంపిపి, జెడ్పీటీసీ తీరు పరిశీలిస్తే బిసి,జనరల్ ఆశఆశావాహుల ఆశలు అడియాశాలు అయినట్లు కొందరు నాయకులు తలలు పట్టుకుంటున్నట్లు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. ఈ నెల 8న వచ్చే తీర్పుతో రిజర్వేషన్లు మారుతాయోమోనని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్న పరిస్థితి ఆశావాహుల్లో నెలకొంది. పలువురు ఆశావాహులు ఇప్పటికే తమ ప్రచారం మొదలు పెట్టి ప్రజల్లోకి వెళ్లడం కొసమెరుపు. మొత్తం మీద సజావుగా ఈ రిజర్వేషన్లతో ఎన్నికలు జరిగితే కొత్త నాయకులు రాజకీయంగా తెరపైకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.



## పవిత్ర గ్యార్వీ పండుగ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4,మేజర్ న్యూస్ (సూర్య): పవిత్ర గ్యార్వీ పండుగ సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో అహ్లే సున్నత్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో పండుగను ఘనంగా జరుపుకున్నారు.పండుగ లో భాగంగా మొదటగా ముస్లిం మత పెద్దలు స్వర్గీయ షేక్ అలీ ఇంటి నుంచి జేండను పట్టణ పుర వీధుల్లో ఊరేగిస్తూ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న జేండ గద్దె వద్ద ఫాతేహ కార్యక్రమం నిర్వహించారు. అక్కడే పేద ప్రజలకు సూమరు 800 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మౌలన సయిద్ రిజ్వి అహ్మద్, ఇమ్రాన్, మహ్మద్ ఫరిద్, అసద్ అలీ ఖాన్, ఆసీఫ్,హరుణ్, ఖలిద్ ,ఖలిల్, ఇస్మాయిల్ నాయక్,రియాజ్, అన్వర్,అశ్రఫ్, గయాజ్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం



### వరంగల్ జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి




వరంగల్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: ఎంపీటీసీ, జెడ్ పి టి సి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శనివారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈఓ రామిరెడ్డి తో కలసి ఎంపీటీసీ, జెడ్పి టి సి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు, ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారిని, ప్రతి జడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల డైరీలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని తెలిపారు. నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు పీపుల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు. శిక్షణ కార్యక్రమం లో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైన్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తాం

### బాకీ కార్డు ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరణ

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య

కన్నాయిగూడెం, అక్టోబర్ 04(మేజర్ న్యూస్ సూర్య ): అధికారంలోకి వచ్చేందుకు అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య అన్నారు. శనివారం రోజున ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బాకీ కార్డుల పేరుతో ఉన్న పోస్టర్లను సుబ్బుల సమ్మయ్య విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాకీ కార్డు ఉద్యమం ప్రారంభించిందని అన్నారు. అభయహస్తం పేరిట కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మర్చిపోయారన్న భ్రమలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని, వారి అబద్దపు హామీలను అందరికి గుర్తు చేసేందుకే బాకీ కార్డు ఉద్యమాన్ని చేపట్టామన్నారు. ఎన్నికలు ఏవైనా విజయం మాత్రం బిఆర్ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ బావుల వద్ద కరెంటు మీటర్లు పెట్టేందుకు సిద్ధం అవుతుందని, కరెంటు చార్జీలు కూడా పెంచబోతున్నారన్నారు. గత 10సంవత్సరాల కెసిఆర్ పాలనలో రైతులకి





ఏనాడు కూడా ఎరువుల కొరత రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో యూరియా కోసం రైతులు చెప్పులు, పట్టాపాసుబుక్కులతో క్యూ లైన్లలో నిల్చునే గత కాంగ్రెస్ పాలనను గుర్తు చేసుకునేలా చేసారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం కారణంగా ఎవరికి లాభం కలిగిందో ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని సుబ్బుల సమ్మయ్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రతి మహిళకు గృహలక్ష్మి కింద 2509రూపాయల ఇస్తామని హామీ ఇచ్చారని, రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు 55వేల రూపాయలు ప్రభుత్వం బాకీ పడిందన్నారు. వృద్ధాప్య పింఛన్ ను 4వేలకు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 22నెలల కాలంలో ప్రతి వృద్దుడికి 44వేల రూపాయలు బాకీ పడిందన్నారు. దివ్యాంగుల పెన్షన్ ను 6వేలకు పెంచుతామని ప్రభుత్వం ఇప్పటివరకు 44వేల రూపాయలు ప్రతి దివ్యాంగుడికి భాకీ పడిందన్నారు. షాదీ ముబారక్ కళ్యాణలక్ష్మి, పథకానికి తులం బంగారం అదనంగా ఇస్తామని ప్రభుత్వం ఇప్పటి వరకు లక్షలాది మంది ఆడపడచులకు తులం బంగారం బాకీ పడిందన్నారు. రైతు భరోసా కింద ప్రతి రైతుకు 76వేల రూపాయలు బాకీ పడిందన్నారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామన్న ప్రభుత్వం ప్రతి గ్రాడ్యుయేట్ నిరుద్యోగికి 88వేల రూపాయల బాకీ పడిందన్నారు. దీంతో పాటు విద్యార్థులకు స్కూటీ, విద్యా భరోసా కార్డు కింద 50వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చే నాయకులకు ఈ విషయాలపై నిలదీయాలనీ బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం బిఆర్ఎస్ నాయకులు, జిల్లా నాయకులు, వివిధ హోదాల నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

### క్రికెట్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

### పుట్ట మధుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సీనియర్ క్రీడాకారుడు కుంభం మహేష్ రెడ్డి

కాటారం, అక్టోబర్ 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్వహించిన ధన్వాడ ప్రీమియం లీగ్ 10 క్రికెట్ పోటీల్లో గారేపల్లి క్రికెట్ అసోసియేషన్ టీంకు, మల్హార్ మండలం మహి/333 డిసైడర్స్ టీం సభ్యులకు క్రీడా దుస్తులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ప్రతిభను గుర్తించాలంటే ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి క్రీడల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడైనా అందిస్తానని తెలిపారు. యువకులు చెడు వ్యసనాలకు



బానిసలు కాకుండా మంచి క్రీడా స్ఫూర్తితో పలు పోటీల్లో పాల్గొని రాణించాలని యువకులకు సూచించారు. ప్రతి క్రీడాకారుడు గొప్పగా ఆడి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గారేపల్లి క్రికెట్ అసోసియేషన్ జట్టుకు టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్, మల్హార్ మండలం మహి 333 డిసైడర్స్ జట్టుకు త్రిశూల్ విజనరీ స్టూడియోస్ స్పాన్సర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు కుంభం మహేష్ రెడ్డి పుట్ట మధుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు తోట జనార్ధన్, బాసాని రవి, కుడుదల రాజబాబు, సడవలి, ఊర వెంకటేశ్వరరావు, వంగల రాజేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.





# పియంశ్రీ ఉన్నత పాఠశాలలో ఏటిఎల్ ల్యాబ్ తో విద్యార్థులకు సాంకేతిక శిక్షణ

తరిగొప్పుల అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : అటల్ టింకరింగ్ ల్యాబ్ నేటి విద్యార్థులల్లో శాస్త్రీయ, సాంకేతిక నైపుణ్యములను పెంపొదించడానికి ఎంతో దోహద పడు తుందని మండల విద్యాశాఖధికారి నెల్లుట్ల జానకి అన్నారు. శనివారం స్థానిక పీఎంఎస్ఆర్ఐ ఉన్నత పాఠశాల(బాలుర)లో నూతన హంగులతో రూపొందించిన భౌతిక శాస్త్రం ప్రయోగశాలను సందర్శించిన అనంతరం వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొదించడానికి ఇలాంటి ప్రయోగశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారివేద మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయోగశాలను ఉపయోగించుకొని నూతన సాంకేతిక ప్రాజెక్టులను రూపొందించి వాటికి పేటెంట్ సాధించే దిశలో అడుగులు వేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రాజెక్టు లను పరిశీలించి వారిని అభినందిచారు. కార్యక్రమంలో బౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాలేపు విజయ, యేల నరేందర్,గణిత శాస్త్రం గాదె జోసెఫ్ బేబీ, ఎండి యూసుఫ్, ఆంగ్లం ఉపాధ్యాయులు టి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**ములుగు మార్కెట్ చైర్ పర్సన్ రేగ కళ్యాణి,మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్**



తాడ్వాయి అక్టోబర్ 04మేజర్ న్యూస్ సూర్య : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.శనివారం మండలంలోని బీరెల్లి,నర్సాపూర్,కాటాపూర్ ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలను మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి హాజరై మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ములుగు జిల్లాకు వందల కోట్ల రూపాయలు నిధులు పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు, రహదారులు,శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మాణాలను పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని గ్రామాలలో క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చు కష్ట కాలంలోనే కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశాం,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అధిష్టానం కష్ట పడ్డ ప్రతీ ఒక్క నాయకుడు,కార్యకర్త వారి కష్టాన్ని గుర్తించి భవిష్యత్తులో మంచి ఫలితం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,మాజీ సర్పంచులు మంకిడీ నరసింహ స్వామి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి సతీష్ కుమార్, సీనియర్ నాయకులు ముదురుకోళ్ల తిరుపతి,పులి నర్సయ్య గౌడ్,డైరెక్టర్ ముక్తి రామస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, యువజన నాయకులు మర్రి నరేష్, పుల్లూరి నాగార్జున గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలకు 30 శాతం బెనిఫిట్ ని కేటాయించాలి

### హనుమకొండ జిల్లా వడ్డెర సంఘం

కాజీపేట అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వడ్డెరలను గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మైనింగ్ డిపార్ట్మెంట్ ప్రాఫిట్ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 30% బెనిఫిట్స్ ను వడ్డెర సంఘాలకు కుటుంబాలకు ఇచ్చి ఆదుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి వడ్డెరలకు మైనింగ్ డిపార్ట్మెంట్ నుండి వచ్చే బెనిఫిట్స్ గాని వడ్డెర కుటుంబాల గాని ఒక రూపాయి కూడా కేటాయించక ఇబ్బందుల గురిచేసినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనతో ప్రజల వద్దకు వచ్చి ప్రజల సంక్షేమం కోరుతున్న ఈ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మైనింగ్ డిపార్ట్మెంట్ నుండి ప్రభుత్వానికి వచ్చే లాభాల నుండి గత కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరలకి బెనిఫిట్స్ను 30% కేటాయించి ఇచ్చినట్లుగారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మా సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. మా వడ్డెరల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లు సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. హనుమకొండ జిల్లా ఎమ్మెల్యేలు గౌరవ నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు లు రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చించి మా వడ్డెరల జీవన విధానాన్ని గురించి మాట్లాడి ముఖ్యమంత్రి తో చర్చలు జరిపే విధంగా మా వడ్డెరలకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేస్తున్నాము అని శత సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గండికోట సంపత్ అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు గండికోట సంపత్, వడ్డెర సంఘం సీనియర్ నాయకులు సమ్మయ్య, అర్బన్ జిల్లా నాయకులు శ్రీనివాస్, కాజీపేట మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు కందిరాజు, యువజన నాయకుడు పల్లపు నవీన్, గండికోట సాంబరాజు,పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





## చెట్టుపై నుంచి పడి కూలీ దుర్మరణం



ములుగురూరల్ , అక్టోబర్ 4 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మండలంలోని దేవగిరిపట్నంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దినసరి కూలీ భూక్య శ్రీను (40) శనివారం ఉదయం కొబ్బరి చెట్టు ఎక్కి కొమ్మలు కత్తిరిస్తుండగా అదుపుతప్పి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలైన ఆయనను స్థానికులు వెంటనే ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో విషాదం నెలకొంది.

## రౌడీ షీటర్లకు సీఐ విశ్వేశ్వర్ కౌన్సిలింగ్



గీసుగొండ అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని,రానున్న స్థానిక ఎన్నికల్లో అల్లర్లు,అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ హెచ్చరించారు.శనివారం మండలంలోని రౌడీ షీటర్లకు సీఐ విశ్వేశ్వర్ కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందని,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.అనంతరం రౌడీ షీటర్లను తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎస్.ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయాలు



రాయపర్తి, అక్టోబర్ 4(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన జడ కొమురయ్య, కందుకూరి సాయిలు,పోలేపాక ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యాలతో మరణించగా శనివారం బాధిత కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన కోమటి యాదగిరి,పాము సుభద్ర,గొల్లపల్లి పిచ్చయ్య అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంతుండగా పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి**

**అసమర్థ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు అన్యాయం**

**కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు**

**ఆరు గ్యారంటీల మోసాన్ని, 420హామీలను ప్రజలకు వివరించాలి**

**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి**



గోవిందరావుపేట, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్ సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బడే నాగజ్యోతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గోవిందారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఈ కాంగ్రెస్.అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసింది.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడభోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డ గ్యారంటీ లను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో ఎండగట్టాలని గ్రామ, గ్రామాన బాకీ పడ్డ గ్యారంటీ కార్డులను పంపిణీ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, వెలిశాల స్వరూప, ఆలూరి శ్రీనివాసరావు, లావుడియా రామచందర్, లకావత్ చందులాల్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు బత్తుల రాణి, ఇరుప విజయ, అల్లం నేని హనుమంతరావు, నామ్ పూర్ణచందర్, రమేష్, తాటికొండ శ్రీనివాస చారి, కేదారి, అజ్మీర సురేష్, మీడుదల వెంకన్న, చుక్క గట్టయ్య, మధు, వర్ధా చందర్ రాజ్, రుద్ర బోయిన మల్లేష్ గౌడ్, మాలోత్ గాంధీ, ఎండి అజీజ్, గంధర్ల సాంబయ్య, అనుము, వజ్ర నరేందర్, లావుడియా వగ, జిల్లెల్ల కొమురయ్య, గజ్జి ఎలంధర్, బోళ్ల రాజులు, బైకాని ఓదెలు, ఏళ్ల శ్రీనివాస్, శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, ఓదెల మొండయ్య, ఉట్ల మోహన్, భూక్య వెంకటస్వామి, రేళ్ల శ్రీనివాస్, జ్యోతి, కందాల ఇంద్రారెడ్డి, పున్నం రవికుమార్, కృష్ణారెడ్డి, రంజిత్, దర్శనాల సంజీవ, బోల్ల శివ, భాను తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం కమిటీ ఎన్నిక




చిట్యాల, అక్టోబర్ 04 మేజర్ న్యూస్ మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం గ్రామంలో కమిటీ సమావేశం నిర్వహించి. గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. పద్మశాలి గ్రామ సంఘం అధ్యక్షుడిగా చింతల పెద్ద నరసయ్య, ప్రధానకార్యదర్శిగా చింతల చిన్నసదానందం, కోశాధికారిగా చింతల రజనీకాంత్ లను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సంఘ పటిష్టత కోసం పారదర్శకంగా, వివక్షత లేకుండా తమ విధులను నిర్వర్తిస్తామని నూతనంగా ఎన్నుకున్న కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముదిగొండ నాగరాజు, చింతల రాజమౌళి, చింతల పెద్ద వీరయ్య, చింతల సుమన్, చింతల మహేందర్, చింతల రాజేందర్, బుద్ధారపు రవీందర్, పాశీగంటి మహేందర్, బిక్షపతి, మార్కండేయ, తిరుపతి, సాంబయ్య, సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మానేరు వాగులో గల్లంతైన మృతదేహం లభ్యం



చిట్యాల, అక్టోబర్ 4 మేజర్ న్యూస్: నిత్యవసర వస్తువుల కోసం మానేరు వాగు దాటుతూ ప్రమాదవశాత్తు గల్లంతైన ఒకరి మృతదేహం శనివారం కాల్వపల్లి శివారులో లభ్యమయింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ జిల్లా చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామానికి చెందిన అజ్మీర రాజేందర్(45) టేకుమట్ల మండలం కలికోట ఓడేడు మధ్య గల మానేరు వాగు దాటుతూ గురువారం అదుపు తప్పి వాగులో కొట్టుకపోయాడు. గల్లంతయిన అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు గ్రామస్తులు, పోలీసులు మూడు రోజుల పాటు గాలించిన మృతదేహం లభ్యం కాలేదు. శనివారం చిట్యాల మండలంలోని కాల్వపల్లి లోని డంపింగ్ యార్డ్ సమీపంలో రాజేందర్ మృత దేహం లభ్యమైనది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు టేకుమట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

### రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### ఇల్లందలో కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

### కార్డుల పంపిణీ అడ్డుకున్న పోలీసులు



వర్ధన్నపేట అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు మోసపూరిత హామీల చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారాలతో అధికారం లోకివచ్చి 22 నెలలు అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవటం సిగ్గుచేటు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. అమలకు సాధ్యం కానీ 420 హామీలు ప్రజలకు ఇచ్చి ఎన్నికలలో ఓట్లు దండుకున్నారని హామీల అమలు చేయాలని ప్రజలు నిలదీయడంతో ఖజానాలో ఏం లేదని లంకె బిందెలు ఉన్నాయని వస్తే కాలు బిందెలు దర్శనమిస్తున్నాయని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పడం తన చేతగాని తనానికి నిదర్శనమని దిగబెట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని దయకరావు అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా సంక్షేమ పథకాలు అందించి సుపరిపాలన చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ విజయదుందబి బోధిచడం ఖాయమని అన్నారు .ప్రజలకి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి రానున్న ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ బాకీ కార్డులు ప్రజల్లోకి బలంగా వెళ్ళటంతో కంగుతిన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్డుల పంపిణీ అడ్డుకోవాలని పోలీసులను పంపటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి!

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

### మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ

### ప్రశ్నిద్దాం... బాకీ వసూల్ చేద్దాం అంటూ పిలుపు

రేగొండ, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న మాయ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని భూపాలపల్లి భారతీయ రాష్ట్ర సమితి(భారాస) మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి, దమ్మన్నపేట గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేశారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రతి కుటుంబానికి ఎంత బాకీ పడిందో ఆ కార్డుల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన ఆశలు, నమ్మకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంచేసిందని, ఇప్పుడు వాళ్లు ఓట్లు అడగడానికి మీ ఇంటికి వస్తే.. 'మాకు ఇచ్చిన హామీలు ఎక్కడ?' అని ప్రశ్నించాలని సూచించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాకీ వసూల్ చేసే సమయమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారాస మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

- నలుగురు రౌడీషీటర్ల బైండోవర్
- ఆత్మకూరు సీఐ ఆర్.సంతోష్



అత్మకూరు అక్టోబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు కాపాడేందుకు అత్మకూరు పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్ని చేపట్టారు. ఇందులో భాగంగా మండల పరిషత్ టెరిటోరియల్ కౌన్సిల్ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ టెరిటోరియల్ కౌన్సిల్ (జెడ్పీటీసీ), సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని నలుగురు రౌడీషీటర్లను పోలీసులు బౌండోవర్ చేశారు. ఈ సందర్భంగా అత్మకూరు సిఐ ఆర్ సంతోష్ మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో ఎలాంటి శాంతిభంగం కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. ఈ రౌడీషీటర్లకు తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశాం. భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల సంబంధిత నేరాలలో నైన పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటాం," అని ఆయన స్పష్టం చేశారు. అత్మకూరు పోలీసులు ప్రజలకు హామీ ఇస్తూ, శాంతియుత ఎన్నికల నిర్వహణ కోసం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని ఆత్మకూరు మండల ప్రజలకు భరోసా ఇచ్చారు.

# గేదె దూడ,గొర్రెపోతుని మింగిన కొండ చిలువ

- దంతాలపల్లి ఎస్సారెస్పీ కాలువలో చిక్కిన కొండ చిలువ
- స్థానికులు బయటికి తీసే క్రమంలో దిగువకు కొట్టుకుపోయిన కొండ చిలువ



దంతాలపల్లి,అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్ర శివారులోని ఎస్సారెస్పీ కాలువ తూము వద్ద శనివారం ఉదయం కొండచిలువ పాడి గేదె దూడ,గొర్రె పోతును సగం మింగి వాటికి చుట్టుకొని కొట్టుకొచ్చిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే ఎగువ ప్రాంతం నుండి గేదే దూడ, గొర్రెపోతును కొండచిలువ సగం మింగి ఎస్సారెస్పీ కాలువలో కొట్టుకుంటూ వస్తున్న క్రమంలో దంతాలపల్లి శివారులోని తూము వద్ద చిక్కుకొని ఉండగా అటువైపు వెళ్లిన స్థానిక రైతులు సంఘటనను చూసి భయాందోళనకు గురయ్యారు. గేదె దూడ,గొర్రెపోతుని బయటకి వలలతో లాగా రెండు చనిపోయి ఉండగా,కొండ చిలువ ప్రాణాలతో ఉన్నది. బయటకి తీసి అటవీశాఖ అధికారులకు అప్పజెప్పుదామని చేపలు పట్టే వలతో పైకి తీసే క్రమంలో కొండచిలువ జారీ నీటిలో పడి దిగువ ప్రాంతానికి కొట్టుకుపోయినట్టు స్థానికులు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు,పశువుల కాపర్లు ఎస్సారెస్పీ కాలువ వెంట పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.







# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీ



భీమదేవరపల్లి, అక్టోబర్ 04(మేజర్ న్యూస్ సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో భీమదేవరపల్లి మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అభ్యర్థులు పోటీ చేస్తారని ఆ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పేర్కొన్నారు. శనివారం భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. మండలంలో జడ్పిటిసి స్థానంతో పాటు బలమున్న అన్ని ఎంపిటిసి స్థానాల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. సిపిఐ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సిపిఐ నాయకులను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి, కొంగల రామచంద్రారెడ్డి, మార్పు కృష్ణారెడ్డి, తిరుపతి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 4: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నియమించే అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి,అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ,ఎక్కువ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజాప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి,స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం

-మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 4 : తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మాజీ ఐటీ శాఖమంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడం పట్ల ఇల్లందు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ విచారం వ్యక్తం చేశారు. మా కుటుంబానికి సన్నిహితులైన రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం. అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినట్లు బయ్యారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఎన్నో సామాజిక సేవలను అందించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వారని,వారు మృతి చెందే వరకు, ఎంతోమంది పేదలకు సేవ చేసి ఆదుకున్నారని,రాంరెడ్డి బ్రదర్స్ అంటే తెలియని వారు ఉండరని, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరు ప్రతిష్టలు ఉన్న గొప్ప నాయకులని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

- ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన బిజెపి నేతలు
- సురేందర్‌ని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు





దంతాలపల్లి,అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామ ముదిరాజ్ కుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బిజెపి నేత హుస్సేన్ నాయక్ రు.50 వేలు,గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు శంకరబోయిన సురేందర్ తన వంతుగా రు.50 వేలు మొత్తం విరాళం లక్ష రూపాయలను ఆలయ కమిటీకి సురేందర్ శనివారం అందించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతుగా విరాళం ఇచ్చేటువంటి సందర్భం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్లాడ గ్రామ ముదిరాజ్ కమిటీ పెద్దలు,సభ్యులు,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమగ్ర సస్యరక్షణ పైన శిక్షణ కార్యక్రమం



పాలకుర్తి అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రం లో ని రైతు వేదిక లో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతుల కు ప్రత్తి మరియు ఇతర ఖరీఫ్ పంటల లో సమగ్ర సస్య రక్షణ పైన 2 రోజు హెచ్ఆర్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సి ఐ పి యం సి ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హైదరాబాద్ ఇంచార్జ సునీత ఆద్వర్యం లో జరిగింది. రైతులు 60 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత, మాట్లాడుతూ సీపీఎంసీ, హైదరాబాద్ రైతు ల కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి, సమగ్ర సస్య రక్షణ పై అవగాహన కల్పించారు. వ్యవసాయం లో పంట మార్పిడి, ఎర పంటలు, మిత్ర పురుగుల గురించి, విత్తన శుద్ధి ఉపయోగాలు గురించి చెప్పారు. ప్రత్తి పంట లో గులాబీ రంగు పురుగు నివారణ కు పాటించవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యలను శ్రీ వెంకట రెడ్డి గారు, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వివరించారు. ఉదయశంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ మిత్ర పురుగులు, శత్రు పురుగుల గురించి, ఎన్ పి ఎస్ ఎస్ అనే మొబైల్ యాప్ సస్య రక్షణలో ఏ విధంగా వాడాలో వివరించారు. బసవన్నప్ప, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ పురుగుమందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చెప్పారు.సహాయ వ్యవసాయ సంచాలకులు పరశురాం మాట్లాడుతూ రైతులు ఐపీఎం పద్ధతులు తప్పని సరిగా పాటించాలని చెప్పారు.క్షేత్ర ప్రదర్శన లో భాగంగా వ్యవసాయ క్షేత్రం లో లింగకర్షక బట్టలు పెట్టి వాటి వాడకాన్ని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర,వ్యవసాయ విస్తరణ అధికారి రాధిక లు పాల్గొని రైతులకు మార్గదర్శకం చేసారు. రైతులు ఈ కార్యక్రమం లో ఎంతో ' ఉత్సాహం గా పాల్గొన్నారు.



# గుంతలమయమైన రోడ్లు

- పట్టించుకోని అధికారులు



భీమదేవరపల్లి, అక్టోబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ నుంచి మల్లంపల్లికి వెళ్లే రోడ్డు గుంతలమయమై వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలో సైతం రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారైంది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్లపై ఏర్పడ్డ గుంతలపై కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అడుగడుగునా గుంతలు ఏర్పడి రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల ంలోని పలు గ్రామాల్లో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు.

# కొత్త రేషన్ షాప్ ప్రారంభం



భీమదేవరపల్లి, అక్టోబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో కొత్త రేషన్ షాపును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లి సుమన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే సన్నబియ్యాన్ని ప్రజలకు అందించేందుకు నూతన రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. నూతన రేషన్ దుకాణాన్ని అందుబాటులో ఉన్న వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భార్య హత్య కేసులో భర్త అరెస్ట్

- సీఐ సత్యనారాయణ



నెల్లికుదురుఅక్టోబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఆలేరు గ్రామానికి చెందినచీకటి స్వప్నహత్య చేసిన సంఘటనపై పోలీసులు దర్యాప్తుచేయగానిందితుడుని అరెస్టు చేయడం జరిగిందనిసిఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ సత్యనారాయణ మాట్లాడుతూచీకటి నరేష్ కుమారుడువిక్రమ్ తన తల్లి గారాబంచేతచెడు వ్యసనాలు అలవాటు చేసుకున్నాడని,తల్లిని చంపితే కొడుకు మారుతాడని ఆలోచనతోఅతి క్రూరంగా గొడ్డలితో నరికిచంపిననరేష్ ని దర్యాప్తు చేసిన ఎస్ఐ రమేష్ బాబుఅరెస్ట్ చేయడం జరిగింది అని అన్నారు. నిందితుడిని రిమాండ్ పై కోర్టుకు పంపించడం జరిగిందనిసిఐ తెలిపారు. నిందితుడని చాకచక్యంగా పట్టుకోవడంలో పోలీసులు ముందున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

## - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ



పాలకుర్తి అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తి మండలం వావిలాల, కొండాపురం ఎంపీటీసీ పరిధిలోమండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల వేణు,మంగ అంజయ్య , బాలాజీ,వెంకన్న ల అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కలిసిగట్టుగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పనులను ప్రజల్లోకి విస్తృతంగ ప్రచారం చేయాలన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులే నేడు కనిపిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు గంగు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ లు గడ్డం యాక సోమయ్య కారు పోతుల శ్రీనివాస్ గౌడ్,పాలకుర్తి మండల పార్టీ సమన్వయకర్త ఇట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ వీరమనేని యాకాంతరావు, కొండాపురం ఎంపిటిసి క్లస్టర్ ఇంచార్జ్ పులి గణేష్ గౌడ్ లావుడియా భాస్కర్, ఎండీ మదర్,జలగం కుమార్, గూగులోతు కిషన్ నాయక్, హరిలాల్ నాయక్ మరియు మూడు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీ

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు ఖాయం
- బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు ఖాయమని టిఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షుడు పసునూరి నవీన్



అన్నాడు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశానుసారం పాలకుర్తి మండల కేంద్రంలోని మల్లంపల్లి ఎంపీటీసీ క్లస్టర్ లోని హాట్యతండాలోని సమావేశం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి నవీన్ పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఓటమిలో ప్రజల తప్పేం లేదు కేసీఆర్ మీద ద్వేషం నింపి ప్రజల మనసు మార్చారు.అసమర్థ కాంగ్రెస్ పాలనలో సబండ వర్గాలకు అన్యాయం జరుగుతుంది.ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ భానోత్ మహేందర్ నాయక్, హత్య తండా గ్రామ ఇన్చార్జి బీరవల్లి రవి వర్మ,నాయకులు అజ్మీర వెంకన్న,శ్రీను,రవి,అశోక్ ,యాకు ,నాగుల్ పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్ షాపులు నడిపితే సహించేది లేదు

- మద్యం అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెంచాం
- ఆత్మకూరు సీఐ ఆర్.సంతోష్

ఆత్మకూరు అక్టోబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, పాండవుల రఘు



అత్మకూరు అనే వ్యక్తి అత్మకూరు ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న సుమిత కిరాణా షాప్‌లో అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుతూ పట్టుబడ్డట్లు తనిఖీల్లో ఆయన వద్ద నుండి చట్టవిరుద్ధంగా నిల్వ ఉంచిన 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాల విలువ సుమారు రూ. 9,400/–గా ఉంటుందన్నారు. ఈ ఘటనపై అపరాధ నమోదు తెలంగాణ ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు, నిందితుడు పోలీసుల కస్టడీలో ఉండగా, మరింత విచారణ కొనసాగుతోందన్నారు. అత్మకూరు పోలీస్ విభాగం తమ పరిధిలోని అక్రమ మద్యం వ్యాపారాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నదిగా, చట్ట వ్యవస్థను సమర్థ వంతంగా అమలు పరుస్తున్నదిగా తెలియ జేస్తున్నామన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత






దంతాలపల్లి,అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన పులుగుజ్జ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని శనివారం బిజెపి నాయకులు శంకరబోయిన సురేందర్,డాక్టర్ రామచంద్రయ్యలు పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని తెలిపి రు.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.వారి వెంట ముదిరాజ్ కుల సంఘ నాయకులు,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులనే గెలిపించండి

## -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 4. బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఎన్నికల జనరల్ బాడీ సమావేశం గంగారపు భిక్షం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు. మోకాళ్ళ మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అవకాశవాద పార్టీలను ఓడించి ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో గోరంగా విఫలమాయిందని, రైతులు పంటలు పండించుకోవడానీకి కావలసిన యూరియానుసకాలంలో అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆదివాసీ ప్రజల పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా వారు సేద్యం చేసుకుంటున్నా భూములను ఆక్రమించుకుందని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా తిరిగి మరోసారి ప్రజలను మోసపుచ్చుడానికి వస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ ఎంఎల్ నూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాకన్న,సూర్ణపాక రాంబాబు,పూనెం చిన్న లింగన్న,చింత కృష్ణ,రాంబాబు,స్వర్ణపాక రమేష్, సీమల చంద్రయ్య,మోకాళ్ళ సారయ్య, వాసం కన్నయ్య,లక్ష్మీ సూరా పాషా, బిక్షం,పాశం కన్నయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ లో చేరిక

- రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు
- ఓటుతో రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం వస్తే బాకీ కార్డు చూపించాలి
- హామీల అమలులో రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝూన్సీరెడ్డిల వైఖరి పట్ల తీవ్ర ఆవేదనతో.. ఎమ్మెల్యే గెలుపుకు కృషిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార ఓయూ జేఏసి నేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు ఇప్ప పృథ్వీ రెడ్డి శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఓ వేడుక మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామం నుండి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి, వడ్లకొండ ప్రశాంత్, తీరుపెల్లి కొండల్ రెడ్డి, ఎడ్ల శ్రీను, మెట్టు వింసెట్ రెడ్డి, బత్తిని మల్లేశ్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఓటుతో రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. ఎక్కడికి వెళ్లినా ఏ ఒక్క హామీ నెరవేరలేదని ప్రజలు బాదతో ఉన్నట్లు చెప్పారు. సకాలంలో విద్యుత్ రావడం లేదు, రైతుబంధు లేదు.. ఆసరా పెన్షన్ల పెంపు లేదు.. కల్యాణలక్ష్మికి తులం బంగారం లేదు.. నిరుద్యోగ భృతి లేదు.. విద్యార్థినులకు స్కూటీలు రాలేదు. ఇలా అన్ని హామీల అమలులో రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. పదేళ్ల పాలనలో దసరా పండుగ వస్తే బతుకమ్మ చీరెలను అందజేశాం. రెండేళ్ల కాలంలో ఒక చీరను సైతం ఇవ్వలేని అసమర్థ పాలనను రేవంత్‌రెడ్డి సాగిస్తున్నట్లు దుయ్యబట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను రానున్న ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్ చింత రవి మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ మాజీ జిసిసి చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య ఏల సుందర్ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి కూతాటి నరసింహులు కొత్త జలంధర్ రెడ్డి జోగు సోమనరసయ్య గండిపల్లి యాకయ్య మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులకు ఆశీర్వాదం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల యువజన నాయకుడు బానోత్ కిరణ్ నాయక్ సోదరుడి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న అనుబంధ సంఘాల నాయకులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ నాయకులు రెడ్డిరాజుల రమేష్ ఓడపల్లి రవీందర్ కొంగరి ఉమేష్ పార్టీ కార్యకర్తలు ,నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# కుటుంబానికి అండగా నిలిచిన ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్



కొడకండ్ల,అక్టోబర్ 4మేజర్ న్యూస్ (సూర్య) జనగాం జిల్లా, కొడకండ్ల మండల కేంద్రం లోని ఏడునూతుల గ్రామం లో కరెంట్ షాక్ కీ గురై కాళ్ళ చేతులు సచ్చు పడిపోయి 5 సంవత్సరాలుగా మంచానికి పరిమితమై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బ్రహ్మచారి కుటుంబం గురించి న్యూస్ ఇండియా రిపోర్టర్ గుర్రం ప్రభాకర్ ,ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసన్న కుమార్ కీ తెలియజేయగానే వెంటనే కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని తెలుసుకొని వారి కుటుంబానికి అండగా నిలవడానికి...ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాట్స్ ఆప్ గ్రూపుని వేదికగా చేసుకొని అందులో ఆ కుటుంబ పరిస్థితి గురించి వివరిస్తున్న వీడియో ని పోస్ట్ చేయగా వెంటనే 50 మంది గ్రూప్ సభ్యులు స్పందించి ఫోన్ పే %ఠ% గూగుల్ పే ద్వారా 51000 ల రూపాయలను, 75 కేజీలా బియ్యం, నిత్యవసర వస్తువులను జమ చేయడం జరిగింది.. ఏడునూతుల గ్రామానికి చెందిన జీలుకర కళమ్మ మరియు యుగేందర్ ల కుమారుడు కిరణ్ ప్రతీ నెల బాధితుడికి కావాల్సిన మెడిసిన్స్ ఎంత ఖర్చు అయినా నెల నెల పంపిస్తాను అని మాట ఇచ్చారు, బాధితుడి యొక్క చిన్న కుమార్తె చర్మ వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న జనగామ మైనారిటీ అధ్యక్షులు షేక్ సద్దాం అమ్మాయికి అండగా నిలిచి హాస్పిటల్ ఖర్చులు భరిస్తాను అని మాట ఇచ్చారు. ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు వాట్స్ ఆఫ్ గ్రూప్ లో పెట్టిన మెసేజ్ కీ వెంటనే కొడకండ్ల, పాఖాల, హైదరాబాద్, సూర్యాపేట, ఏడునూతుల, కాన్వాయిగూడెం, వావిలాల, తొర్రూర్, రామవరం, జాఫర్గాడ్, కడవెండి నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాన్య ప్రజలు, బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ సభ్యులు, యువకులు, పెద్దలు, నాయకులు స్పందించి తోచిన ఆర్థిక సాయం చేయగా శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఇద్దరి ఆడ పిల్లల పేరు మీద 40000 ల రూపాయలను పోస్టాఫీసు సుకన్య లో ఫిక్స్ డిపాజిట్ చేసి సుకన్య బుక్స్ ని అడపిల్లల చేతికి ఇవ్వడం జరిగింది... మిగిలిన 11000 ల రూపాయలను మందుల కొరకు కుటుంబానికి అందివడం జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ కొడకండ్ల ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాట్స్ ఆప్ గ్రూప్ లో పోస్ట్ చేయగానే కొన్ని గంటల వ్యవదిలోనే స్పందించిన 50 మంది సభ్యులను అభినందించారు అలాగే ఎక్కువ మంది దాతలు కొడకండ్ల మండలం నుండి ఉండటం తో చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు...భవిష్యత్ లో ఎవరికి ఆపద ఉన్న ఇలాగే స్పందించి కొన్ని వేల కుటుంబాలకు అండగా నిలబడాలని దాథలను కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాట్స్ ఆఫ్ గ్రూప్ సభ్యులు, మసురం. వెంకట్నారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయులు దోర్ణం ప్రభాకర్, సూర్య న్యూస్ రిపోర్టర్. వీరదాసు.నవీన్, న్యూస్ ఇండియా రిపోర్టర్ గుర్రం. ప్రభాకర్,రామవరం జిహెచ్ఎంసి ఎడెల్లి.మహేందర్, మోడల్ స్కూల్ పీడీ. జెరూపోతుల సుధాకర్, మై రెడీమర్ స్కూల్ ఇంచార్జ్ నాగాలాండ్ సునేప్ సార్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బండారి నర్సమ్మ పార్థివదేహానికి నివాళులు



దేవరుప్పుల అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బండారి సత్తయ్య ప్రభాకర్ మాతృమూర్తి బండారి నర్సమ్మ (90) మరణించగా శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నర్సమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ నాయకులు సుడిగేల హనుమంతు నక్క రమేష్ సులుగూరి మహేష్ దుబ్బాక రత్నాకర్ రెడ్డి భాషిపాక అంజయ్య కాశబోయిన నగేష్ కాశబోయిన మల్లేష్ కత్తుల సుధాకర్ ఉడుత రాజ్ కుమార్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కాంగ్రెస్ నుండి

# బిజెపిలోకి చేరికలు

**– చేరికలను ఆహ్వానించినవారు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు , బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి ,డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**

ఆత్మకూరు అక్టోబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కొంగర సుమన్ కోడెపాక రమేష్ ఎల్లగొండ అనిల్ తుడుం రమేష్ తిక్క రాజు లు నరేంద్రమోదీ పరిపాలన పట్ల , కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బిజెపిలోకి చేరుతున్నారన్నారు . వారికి భారతీయ జనతా పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి బిజెపి పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి సిరంగి సంతోష్ కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం ,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ,ఆర్ టి ఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్, ముద్దెర గోపాల్ ,కోడెపాక రాజు ,కొమ్ముల ప్రవీణ్ ,నకినబోయిన రమేష్ ,బత్తిని వీరస్వామి ,మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, బీజేవైఎం అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ,బూత్ అధ్యక్షులు వేముల సురేష్ ,యదా కుమార్, బత్తిని రాజశేఖర్ ,అల్లీ మహేంధర్ ,రాచర్ల నరేష్ ,గోనె రాజ్ కుమార్ ,నకతీ యుగేంధర్ ,నామాని ఐలయ్య ,తదితరులు పాల్గొన్నారు



# సిపిఎం పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలి

**- సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**

బచ్చన్నపేట అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట లోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ సమావేశం మీన్నలాపురం ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్య దర్శి బెల్లంకొండ వెంకటేష్ సీనియర్ నాయ కులు బండకింది బాల నారాయణ మాట్లాడు తూ ఈ బచ్చన్నపేట మండలంలో రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ మరియు సర్పంచ్ వార్డ్ మెంబర్లను బచ్చన్నపేట మండల ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు ఈ బచ్చన్నపేట మండలంలో సిపిఎం పార్టీ అనేక ప్రజా సమస్యల పైన ఇళ్ల స్థలాల కోసం రేషన్ కార్డుల కోసం పింఛన్ల కోసం గ్రామాలలో వీధిలైట్ల కోసం డ్రైనేజీ సమస్యల పైన అంతర్గత రోడ్ల సమస్య పైనరైతాంగ సమస్యల పైన కూలీల సమస్యల పైన సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పైన అనేక ప్రజా పోరాటాలను ఉద్యమాలు నడిపినటువంటి చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ఈ మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం కోసం పని చేసిందని అలాంటి ప్రజా పోరాటాల ఉద్యమాలు చేసే సిపిఎం పార్టీని రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల నాయ కులు అన్నెబోయిన రాజు,పర్వతం నరసిం హులు, ఇంజ ఎల్లయ్య, బైరగోని బల రాము లు, లక్ష్మి, కల్పన,పొన్నాల రాజవ్వ, సుధాకర్, రమేష్, బాలరాజు, సమ్మయ్య పాల్గొన్నారు.



## నకిలీ పోలీస్ అరెస్టు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 04): జనగామ పట్టణంలో తాను పోలీసునని ప్రజలను మోసం చేస్తూ వసూళ్లకు పాలుపడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన జనగామ పోలీసులు నిందితుడు కిరణ్ నాలుగు సంవత్సరాల క్రితం జనగాం పోలీస్ స్టేషన్ నందు ప్రైవేట్ గా డ్రైవిగ్ చేసేవాడు, ఆ సమయంలో పోలీసు వారితో వెహికల్ చకింగ్ కూడా వెళ్లేవాడు, మూడు సంవత్సరాలు క్రితం తన బంధువులు అమ్మాయిని ప్రేమించనిన విషయంలో జనగామ పిఎస్ నందు తన పై కేసు నమోదు కాగా జైలుకు కూడా వెళ్ళాడు, ఆ తర్వాత ఆర్థిక ఇబ్బందుల వలన తన బంధువైన ఓ కానిస్టేబుల్ ఐడి కార్డును తనకు తెలియకుండా ఇంట్లో ఉండగా తీసుకొని, అట్టి కార్డుతో అప్పుడప్పుడు రాత్రి సమయంలో పెంబర్తి మరియు నెల్లుట్ల హైవే పై వెళ్లే వాహనదారుల వద్ద తాను పోలీస్ కానిస్టేబుల్ అని చెప్పి, కార్డు చూపించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకునేవాడు, ఈ క్రమంలో ఈ మధ్య జనగామ లో కొందరు వ్యక్తులు గ్యాంగ్ రేప్ చవేయగా, ఇట్టి విషయంలో నిందితుల వద్దకు వెళ్లి వారిద్దరి పై కేసు కాకుండా ఉండాలంటే తనకు 2,50,000/- రూపాయలు ఇవ్వాలని సెట్టిల్మెంట్ చేయాసగాడు,కేసు పెట్టకుండా ఉండాలంటే తనకు 2,50,000/- రూపాయలు ఇవ్వాలని ఇవ్వకపోతే కేసు పెడతానన బెదిరించినాడు అని తెలిసింది ఫిర్యాదు దారుని దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడైన డ్రైవర్ కిరణ్ ను ఈ రోజు జనగామ చౌరస్తానందు పట్టుకొని విచారించగా పైన తెలిపిన విధంగా ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు, మరియు అతని వద్ద ఒక మొబైల్ మరియు పోలీస్ ఐడి కార్డు లును పోలీసులు స్వాదినపర్చుకున్నారు.నిందితుడు కిరణ్ ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి, ఎస్సై భరత్, మరియు కానిస్టేబుల్లు, కరుణాకర్, ఎన్. సాగర్, బి.కృష్ణ, పి.చరణ్, ఈ. రాజేష్ మరియు ఎం.మధుసుదన్ లును జనగామ ఏసీపీ, డీసీపీ మరియు వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీసు అభినందించారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం





నడికుడ అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : పరకాల మాజీ శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కంటాత్మకూరు, ధర్మారం, సర్వాపూర్, కౌకొండ, వెంకటేశ్వర్లపల్లి, నార్లపూర్, పులిగిల్ల, రాయపర్తి మరియు వరికోల్ గ్రామాల లో బి.ఆర్.ఎస్ ముఖ్య కార్యకర్తల తో సన్నాహక సమావేశాలు నిర్వహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున పోటీ చేసే ఆశావహుల జాబితానీ సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా నడికూడ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అద్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్ధులను ప్రతి ఒక్క కార్యకర్త తానే అభ్యర్థిగా భావించి అత్యధిక మెజారిటీ తో గెలిపించే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి అని పిలుపునివ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, మండల యూత్ నాయకులు, ఆయా గ్రామాల గ్రామ కమిటీ అద్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో పెసా చట్టం ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌ను కోరిన
- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్

గూడూరు అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య ): ఏజెన్సీ ప్రాంతాలలో పైసా చట్టం ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ అన్నారు. శనివారం రోజున జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ మండలంలోని తమ సొంత ఇంటి వద్ద మచ్చర్ల లో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్టీలకు జరుగుతున్న అన్యాయంపై హుస్సేన్ నాయక్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ తండాల గ్రామపంచాయతీలలో దాదాపుగా 100 శాతం ఎస్ టి లంబాడి ప్రజలు ఓట్లను కలిగి ఉండి కేవలం ఒకటి రెండు ఓట్లు ఇతర కులాలకు సంబంధించిన ఓట్లు ఉంటే ఎస్టీలకు కాకుండా ఇతర కులాలకు వారికి సర్పంచ్ గా రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. ఉదాహరణకు మహబూబాబాద్ మండల లక్ష్మీపురం తండా గ్రామపంచాయతీ అదేవిధంగా మరిపెడ మండలం లింగ్యా తండా గ్రామపంచాయతీలో రెండు ఓట్లు ఇతర కులాలకు చెందిన ఓట్లు ఉంటే వారికే రిజర్వేషన్ కేటాయించారు తండాల గ్రామపంచాయతీలలో ఎస్టీలకు అధికారం ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ గుంజుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా జడ్పిటిసి స్థానాలలో ఎస్టీలకు పూర్తిస్థాయి అన్యాయం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో చూస్తే గార్ల, బయ్యారం, పెద్ద గూడూరు, కొత్తగూడ, గంగారం వంటి ఏజెన్సీ మండలాలలో పెసా చట్టాలకు వ్యతిరేకంగా, ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ గిరిజనులకు తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారు. అగ్రకులాలకు చెందినవారు ఎస్టీలు రాజకీయంగా ఎదగకుండా అడగదొక్కుతున్నారని అన్నారు. ఎస్టి స్థానాలలో ఇతర కులాలకు రిజర్వేషన్లను కేటాయిస్తున్నారని అన్నారు. మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా అయినా కూడా మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా జనరల్ స్థానాన్ని కేటాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎస్టీలపై అగ్రకులాల ఆధిపత్యం ఏ విధంగా ఉందో ప్రజలు గమనించాలని కోరారు. ఈ రిజర్వేషన్లపై పునరాలోచన చేసే విధంగా స్థానిక సంస్థల్లో ఎస్టీలకు పూర్తిస్థాయి న్యాయం జరిగే విధంగా రిజర్వేషన్ స్థానాలు కేటాయించాలని వెంటనే రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు చీఫ్ సెక్రటరీలకు అత్యవసర నోటీసులు జారీ చేయాలని కోరారు.



# అభ్యర్థుల వేటలో రాజకీయ పార్టీలు

- పార్టీ అభ్యర్థులు,నాయకులు, అగ్రనేతలపై ఒత్తిడి



నడికుడ అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలో భారత రాష్ట్ర సమితి ,కాంగ్రెస్ ,భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ మండల నేతలు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు అవకాశాలున్న నేతల పై దృష్టి సారించారు. ప్రతి ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులపై ఎవరెవరు పోటీలో నిలుస్తారని కార్యకర్తల నుండి అభిప్రాయం సేకరిస్తున్నారు. ఏ అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని గ్రామాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలు సేకరిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవిధంగానైనా అభ్యర్థులను గెలిపించి తమ సత్తా నిరూపించుకోవాలని క్యాడర్ నీ ఉత్సాహపరిచి గెలుపు అవకాశాలపై ఒక అవగాహనకు తీసుకొని వచ్చి టికెట్లు రానివారిని రాబోవుకాలంలో ఇతర పదవులతో భర్తీ చేస్తామని కార్యకర్తలను సముదాయిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతి ఒక్క ఎంపీటీసీ సర్పంచ్ కి ముగ్గురు అభ్యర్థులను పర్యవేక్షణ తీసుకొని అందులో ఎవరు ఎక్కువ గెలుపు సైతం అవకాశాలు ఉన్నాయని కార్యకర్తలనుండి సమాచారం సేకరిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి నుండి సైతం గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి బరిలో నిలిచేందుకు ముందుకు వస్తున్న అభ్యర్థులను వారికి ఉన్నటువంటి పరపతిని అంచనావేసి వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. భారతీయ జనతా పార్టీ పరకాల లో నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్ మూలంగా బరిలో నిలిచేందుకు ఆసక్తి ఉన్న నేతల అభిప్రాయాలు తీసుకొని ముందుకు పోతున్నారు. కాగా ఒక్కొక్క ఎంపిటిసి స్థానం సర్పంచి స్థానానికి గ్రామాలలో ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీ నుండి పోటీ చేసేందుకు అభ్యర్థులు భారీ స్థాయిలో తమకే టికెట్ కేటాయించాలని అందుకు గల తన అవకాశాలను నాయకుల ముందు వ్యక్తపరుస్తున్నారు. దాంతో పోటీ చేసే అభ్యర్థుల నుండి అగ్రనేతలకు ఇప్పటికే ఒత్తిడి ఉన్నట్టు తెలుస్తుంది. కొన్ని గ్రామాల్లో పోటీ చేయాలని భావిస్తున్న అభ్యర్థులు తమకు అనుకూలంగా టికెట్ ఇవ్వాలని కోరుతూ కార్యకర్తలను ఇప్పటికే మంచిగా చేసుకొని నాయకుల దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# దేవి నవరాత్రులు పూర్తిచేసుకుని అమ్మవారి నిమజ్జనం





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 04): జనగామ అంబేద్కర్ నగర్ 14 వ వార్డులో ముస్లిమ్ మైనారిటీ కాలనీలో అమ్మవారి నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ 14 వ వార్డులో శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పది రోజులపాటు అమ్మవారిని భక్తులు మరియు వార్డు సభ్యులు అమ్మ వారికి అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారు గంగమ్మ ఒడిలో నిమర్జనంకీ బయలుదేరుతున్న సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గన్ను కార్తీక్,గుగ్గిళ్ళ శ్రీధర్,కమిటీ సభ్యులు మనోజ్,సామ అనిల్, ఆసర్ల సుభాష్, అభి,దేవరాజ్,తేజ,చందు,అఖిల్, సంతోష్ రాజ్,నాని, శ్రీకాంత్, సందీప్,మధు,కౌశిక్,ప్రసాద్, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# జనగామలో దుర్గామాత శోభాయాత్ర

- భక్తి శ్రద్ధలతో నృత్యాలతో అలరించిన భవానీ మాలదారులు



జనగామ టౌన్ అక్టోబర్ 4మేజర్ న్యూస్ సూర్య: శరన్నవరాత్రులు భక్తుల పూజలందుకున్న దుర్గామాతను భవానీ మాలదారులు ట్రాక్టర్ పై అలంకరించి అమ్మవారిని ఊరేగించిన జనగామ బతుకమ్మ కుంట శ్రీ విజయదుర్గమ్మ ఆలయ అర్చకులు, కమిటి సబ్యులు. శనివారం పవిత్ర గోదావరిలో చిటకోడూరు డ్యాములో నిమజ్జనం చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట మీదుగా చౌరస్తా , నెహ్రూపార్క్, పాత బీట్ బజార్, రైల్వే స్టేషన్, గీతానగర్, వడ్లకొండ బై పాస్ మీదుగా శ్రీ విజయ దుర్గామాత అమ్మవారిని ఆలయ అర్చకులు ఆరాధ్య, దేవాలయ చైర్మెన్ పిట్టల సత్యం ఆధ్వర్యంలో భవానీ మాలదారులు భక్తులు భారీ ఊరేగింపులు నిర్వహించారు. ఉదయం నుండి మొదలైన ఊరేగింపు లో ఎండను సైతం లెక్క చేయకుండా భవానీ మాలదారులు అమ్మవారి డీజే పాటలతో కోలాటాలు ఆడుతుతూ నృత్యాలు చేస్తూ అమ్మవారిని శోభాయాత్రకు శోభను తెచ్చారు. అమ్మవారి డిజే పాటలకు నృత్యాలు, దాండియా కోలాటాలు ఆడడం దారిపోడవునా చూపరులను ఆకర్శించింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కొబ్బరి కాయాలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం చిటకోడూరు డ్యాములో గోదావరి నీళ్లలో సాయంత్రం నిమజ్జనం చేశారు.. ఈ కార్యక్రమంలో భవానీ మాలదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.